# ఆకలి లోకం

## మౌళి

**కొందరి జీవితాలు కొన్నిటితో తృప్తి పడతాయి. మరికొందరి జీవితాలు ఇంకొన్నిటితో తృప్తి చెందుతాయి.**

కాని అందరి జీవితాలు అన్నిటితో తృప్తి, సంతృప్తి చెందడం అనేది అసంభవం-

ఆ రోజు వుదయమే సుబ్రమణ్యంకి మెలుకువ వచ్చింది. మెలుకువ రావడం తోనే అతని మనసుకి శుభ సూచకంగా తోచింది-" ఎందుకా-?" అనే ఆలోచన లతో సతమతమవుతూ కళ్ళు తెరిచేడు-

అప్పుడే తెలతెలవారుతోంది. ఇంకా సూర్యోదయం కాలేదు- పక్షుల కిలకిలా రావాలతో కలవరం చేస్తున్నాయి.

రెండు చేతుల్ని తలక్రింద పెట్టుకుని పక్కకి తిరిగి పడుకున్నవాడల్లా వెల్లకిలా ఒరిగి, ఆ పూరి గుడిసె వాసాలని చూస్తున్నాడు సుబ్రమణ్యం.

అది పేరుకు గుడిసె అయినా కాస్త పెద్దగానే వుంది. అందులో ఓ మూలకి మంచం, అందులో పడుకుంది ముసలవ్వ- ఆగి ఆగి దగ్గుతూ తెరలు తెరలుగా దగ్గుతోంది.

అది రోజూ భరిస్తున్న అతను మళ్ళీ కళ్ళు మూసుకున్నాడు-

నిముషంపాటు నిశ్శబ్దమైన మౌనం తరువాత అతని మనసు పూర్తిగా తేలికైన భావన- తనువు సాంతం అధీనంలో వున్నట్టు...

"ఎందుకో:..." మరోసారి తనని తాను ప్రశ్నించుకున్నాడు సుబ్రమణ్యం. చాలా సేపటినుండీ ఆలోచిస్తున్నా దొరకని సమాధానం- అసలు తన జీవితంలో ఇలాంటి అనుభూతి అస్సలు ఎదురు కాలేదు.

అలాంటి ఈ రోజూ?

"అహ్హాహ్హాహ్హా.... బిగ్గరగా కడుపులోని ప్రేవులు పగిలిపోయేలా దగ్గసాగింది ముసలవ్వ.

ఏం రోగమో ఏమో? అయిదు సంవత్సరాలనుంచి మంచంలో పడివుండి దగ్గుతూనే వుంది. "తొందరగా ప్రాణం పోయినా బావుండు" చాలా సార్లు తనని తాను నిందించుకుంటు అసహ్యించుకునేది ఆమె.

పొద్దున లేచింది మొదలు రాత్రి వరకు కార్పెంటింగ్ పని చేస్తుంటాడు సుబ్రమణ్యం. అందుకు ఫలితం ముట్టేది మాత్రం చాలా తక్కువ. మధ్యలో మేస్త్రీ అజమాయిషి- జీవితంలో 'పని' అనేదే అతనికి తెలుసు. ఎప్పుడో రాత్రి పది గంటల వరకు గుడిసె చేరుకుంటే, గంజి మెతుకులు సిద్ధంగా వుంటాయి- అవురావురుమంటు తినగానే ముంచుకు వస్తుంది నిద్ర. మరో ఆలోచనకు తావివ్వకుండానే పడుకోవడం-

మళ్ళీ వుదయం పని-పని-

ఇదీ దిన చర్య- చర్విత చరణం-

"సుబ్రమణ్యం. ఒరే సుబ్రమణ్యం..." వాకిలి వూడుస్తున్న అతని తల్లి పిలిచింది.

వాస్తవంలోకి వచ్చిన అతను తల తిప్పి గుమ్మం వయిపు చూసేడు.

తెల్లారింది.

వాకిట్లో ఏటవాలుగా పడుతున్న సూర్యకిరణాలు, రోడ్డుమీద జన సంచారం-

"...పనికి పోవట్రా... పొద్దు బాగా ఎక్కింది..." ఆమె మాటల్లో అధికారం, హెచ్చరిక, కల్లాపి చల్లుతూ అంది.

ఆ మాటలు అతని మనసులో చలనాన్ని రేపేయి. లేచి కూర్చుంటుంటే ఆలోచనలు మళ్ళీ దాడి చేస్తున్నాయి. మళ్ళీ అదే జీవితం- పనీ- పనీ గానుగెద్దు జీవితం-

"ఏమైంద్రా" ఈ సారి ఆమె కంఠంలో తీవ్రత హెచ్చింది.

"తప్పదు- ఇక తప్పదు. పనికి వెళ్లాల్సిందే" మనసులోనే మదనపడుతూ లేచి గుడిసె ముందుకు వచ్చేడు-

ఈ నాగరిక జనులు జీవన సమరంలోని పోరాటానికి పరుగులు తీస్తున్నారు.

చీపురు కట్టని ఓ మూలన పారేసి అతని దగ్గరకు వచ్చి అడిగింది ఆమె "ఇయ్యాల నీకేమైందిరా?"

అతని మనసులోని భావం- అర్థంకాని ఆ తల్లి అవేదన, అందులోంచి వస్తున్న ఆప్యాయతతో మళ్ళీ అడిగింది "పని కెల్లకపోతే అవ్వకు మందులు దొరకవురా".

చెర్నాకోలతో చెళ్ళున కొట్టినట్టు అతని మనసు స్తబ్ధంగా మారింది. మరో మాటకి అవకాశం ఆమెకి ఇవ్వకుండా ముఖం కడుక్కొని గుడిసెలోకి నడిచేడు సుబ్రమణ్యం.

పది నిముషాలలో కాలకృత్యాలు తీర్చుకున్నాడు. ఉదయమే నిద్రలేచి

మూడు ఇండ్లలో పనిచేసి అక్కడక్కడ మిగిలిన సద్ది అన్నాన్ని తీసుకు వచ్చింది ఆమె- దాన్ని తిని లేచేడు అతను.

స్నానం చేయకుండానే రెండో చొక్కాని మార్చుకుంటున్నాడు మౌనంగా.

అతని మౌనాన్ని భరించలేని ఆమె తను చేస్తున్న పనిని ఆపి మరొకసారి అడిగింది- "సుబ్బు... మాట్లాడవేందిరా?" ఆమె మాటల్లో కరుణరసం హృదయం నిండా ప్రేమ నిండుకుంది.

అంతవరకు ఎంతో గాంభీర్యంగా వున్న అతను ఇక మనసు ఉబలాటాన్ని చంపుకోలేక "అమ్మా... నాకు... నాకు... సంతోషంగా వుందే" చెప్పిన అతను విసురుగా బయటకి నడిచేడు.

ఒక్కసారి నోరు తెరిచింది ఆ తల్లి.

"ఆ" అంటు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేయబోయిన ఆ ముసలవ్వ దగ్గడం మొదలెట్టింది.


★ ★ ★ ★ ★

రోడ్డు పక్కన నడుస్తున్నాడు సుబ్రహ్మణ్యం. వాహనాలు రొద చేస్తూ వెళుతున్నాయి. నడిచి వెళుతున్న జనాలలో సైతం వేగం వుంది.

అతని మనసునిండా తేలికభావం, కొత్తగా రెక్కలొచ్చిన పక్షిలా- ఏదో తెలియని ఆహ్లాదం- అతని పద్దెనిమిదేళ్ల వయసులో ఇలా కలగడం మొట్టమొదటిసారి.

"ఎందుకూ?"- అన్న ప్రశ్నని సవాలక్ష సార్లు వేసుకున్నా సమాధానం శూన్యం.

చాలా మందికి ఎప్పుడో ఒకప్పుడు ఏదో ఒక సమయంలో సంతోషం కలగడం సంభవిస్తుంది. ఎందుకని ఆలోచించినా అర్థం కాదు- కాని కారణం అనేది అంతర్గతంగా వుండి వుంటుంది.



ఆలోచించడం వృధా ప్రయాస అనుకుని నడుస్తూనే నిక్కరు జేబులు వెతికాడు సుబ్రమణ్యం. చేతి వ్రేళ్లకి మూడు రూపాయి బిళ్లలు తగిలేయి.

ఏం చేయాలి?"

సుబ్రమణ్యంకి వయసు పెరుగుతున్నదే గాని బుద్ధి పెరగట్లేదు- తోడుగా తనువులో వస్తున్న మార్పుకి తనో మగాడి నన్న విషయం కూడా పట్టించు కోవట్లేదు- అందుకే ఇంకా నిక్కర్లు వేసుకుంటాడు-

ఉంగరాల జుట్టుని దువ్వుకోడు- ఛాయ నలుపు ముఖంలో చిన్ని కళ్లని, నిగనిగలాడే బుగ్గల్ని- నునులేత మీసాల్ని పొడవాటి ముక్కుకి మెరుగులు దిద్దుకోడు-

పుట్టింది- పెరుగుతున్నది మహానగరంలోనే అయినా- ఎక్కడో

మురికి కూపంలో జీవన పోరాటం సాగిస్తుండడం వలన నూతన పద్ధతులు ఒంట బట్టలేదు–

అయితే ఈ మధ్యన సుబ్రమణ్యంని ఓ సమస్య వేధిస్తోంది– రోజూ పనికి వెళుతూ వస్తున్న దారిలో చూస్తున్నాడు–

చాలా మంది– వారి వారి మిత్రులతో హోటల్ కెళ్ళి 'టీ' తాగుతూ కబుర్లు చెప్పుకుంటు సరదాగా నవ్వుకుంటు, పాన్ వేసుకుని సిగరెట్స్ త్రాగడం–

అప్పుడప్పుడు తనూ అనుకుం టుంటాడు– "–మిత్రులు లేరునాకు– అయినా సరె నేను టీ త్రాగ లేనా? కబుర్లు చెప్పే వాళ్ళు లేరు అయినా పాన్ తినలేనా–? ఆఖరికి ఒక్కసారి– కనీసం ఒక్కసారి సిగరెట్ త్రాగ గలనా–?"

"–ప్రతిరోజు సుబ్రమణ్యం పని చేస్తుంటాడు– వారం వారం డబ్బులిస్తాడు మేస్త్రీ ఆ డబ్బులు కూడా తన చేతికి అందవు– అమ్మ వచ్చి తీసుకెళుతుంది– అవికూడా అవ్వ మందులకోసం– మరి నాకు

# ఆకలి లోకం

డబ్బులెలా–?" ఆలోచిస్తుంటాడు–

"–అసలు అవ్వని బ్రతికించు కోవాలని అమ్మ కెందుకింత ఆరాటం–?? అతను చాలా సార్లు అనుకునేవాడు–

మేస్త్రీ మహా రాక్షసుడు– కనీసం ఒక్క రూపాయి కూడా (అప్పుగా కూడా) ఇవ్వడు– తోటి పనివారి బ్రతుకు తన కన్నా హీనంగా వుంది– అందుకే వారిని అడగను- చాలా సార్లు అనుకునే వాడు

దాంతో సుబ్రమణ్యం కోరికలు కోరికలుగానే మిగిలిపోయేయి–

అలా నడుస్తూ ఆలోచనల్లో మునిగేడు అతను– ఈ మూడు రూపాయిల్ని కూడా అమ్మ చూస్తే తీసుకునేదే– కాని తనే జాగ్రత్తగా దాచుకున్నాడు– వాటిని ఎలా సంపాదించానన్నదే గొప్ప విషయం–

అది పది రోజుల కింది మాట–

ఆ రోజు రాత్రి పదిగంటల సమయం– గుడిసెకు బయలు దేరేడు సుబ్రమణ్యం–

చీకటిగా వుంది– అంతా నిశ్శబ్దం– కీచురాళ్ళ రొద తప్ప– మధ్య మధ్యన మినుగురు పురుగుల వెలుగు–

కొంత దూరం రాగానే ఓ కారు ఆగివుంది– దాని యజమాని ఎంతో శ్రమ పడుతున్నాడు– సుబ్రమణ్యం గ్రహించి అన్నాడు– "నేను తోయనా సార్"

చప్పున తల తిప్పి చూసిన అతను –"సరె బాబు" అన్నాడు– అంత వరకు ఒక్కరు కూడా అటువైపు రాకపోవడంతో నిరాశ చెందిన అతనికి ఒయాసిస్సులో వాన చినుకులా సుబ్రమణ్యం మాటలు అనిపించేయి–

అతను స్టీరింగ్ ముందు కూర్చున్నాడు–

సుబ్రమణ్యం కారు తోస్తున్నాడు– కారు కదిలింది– సుబ్రమణ్యం పట్టుదలతో తోస్తున్నాడు– కారు ముందు కెళుతోంది– ఆయాసం పెరుగుతోంది– శ్వాస భారంగా వస్తోంది– కారు అతి కష్టం మీద కదులుతోంది–

సుబ్రమణ్యం తనువంతా చెమట







శ్రీదేవి- అశోక్- అమృతరాజ్‌ల పెళ్లిని గురించి యిటీవల చాలా పత్రికల్లో రక రకాలుగా సమాచారం వచ్చింది ఈ వ్యవహారంగురించి శ్రీదేవిని అరాతిస్తే 'మా అమ్మ అమృతరాజ్ వాళ్లని యింత వరకు ఈ విషయమై కలవలేదని, వాళ్లు కూడా ఈ విషయం ప్రస్తావించ లేదని, ఈ వివాదంలో అమృతరాక్‌ను లాగటం చాలా బాధాకరంగా వుందని' అన్నది కాని అశోక్ అమృతరాజ్ మాత్రం శ్రీదేవిని కలసి ఐదు నిము షాలు ముచ్చటించానని చెప్తున్నాడు, అది ఏ విషయమో చెప్పకుండా ఇంతకీ అసలు సంగతి ఎవ్వరూ బయట పెట్టి టంలేదు

పడ్డేసింది- చేతులు కాళ్ళు వణుకుతున్నాయి- శక్తి క్షీణిస్తోంది-

దాదాపుగా రెండు వందల గజాల దూరం తోయడంతో కారు స్టార్టు అయ్యింది- ముందుకు తూలబోయి నిలదొక్కుకున్నాడు సుబ్రమణ్యాం-

కారు రివర్సు తీసి- - థాంక్స్ బాబు- చిల్లరలేదు- మళ్ళీ కారు ఆగుతుందో ఏమో?- ' చెప్పిన అతను మూడు రూపాయి బిళ్ళల్ని సుబ్రమణ్యాం చేతిలో పెట్టి కారుని ముందుకు పోనిచ్చేడు-

సుబ్రమణ్యాం తనువు కూలబడి పోయింది నిస్సత్తువగా- కారు వయిపు చూస్తుండి పోయేడు- అతని మనసులో మనుషుల మనస్తత్వాలు- అభిమానాలు- అవసరాలు- అంతర్యాలు కదులుతున్నాయి-

★ ★ ★ ★ ★ ★

నడుస్తున్న సుబ్రమణ్యాం ఆగి పోయేడు-

ఎదురుగా అందమైన అద్దాలతో 'హోటల్- మామూలు ఖరీదైన హోటల్-

-, టీ తాగితే- - డబ్బులు ఎంతో -?'

- సిగరెట్ కూడా వస్తుందా- అంత మందిలో తనూ ఒకడుగా కూర్చుని- టీ తాగితే-? ఆలోచిస్తున్నాడు-

-"తన మేస్త్రీ చెప్పగా విన్నాడు- ఇలాంటి హోటల్లో టీ ఖరీదు రెండు రూపాయలుట- బావుంటుంది- సిగరెట్ కూడా తాగొచ్చు- - నిముషం తరువాత మంచంలోని అవ్వ గుర్తుకు వచ్చింది- అంతే- అతని మనసు స్తబ్ధంగా మారింది-

రెండు నిముషాలు సంఘర్షణ జరిగిన తరువాత- ఛీ ఛీ వెధవ బ్రతుకు-! కనీసం టీ తాగాలన్నా సాధ్యంకాని బ్రతుకు-! నా బ్రతుకే వ్యర్ధమైంది- అసలు నేనెందుకు పుట్టాను-?

అంతే-

అతనిలో మొదటిసారి నిర్వేదం మేల్కొంది

చాలా సేపు మౌనంగా నిల్చుండి పోయేడు-

మరో రెండు నిముషాల తరువాత గుడిసెని చేరుకుని ఎదురుగా వస్తున్న 'అతని తల్లిని అడిగేడు- "అమ్మా- నన్నెందుకు కన్నావే-

ఆ హఠాత్పరిణామానికి ఆశ్చర్య పోయిన ఆమె నిర్వీర్యంగా చూస్తుండి పోయింది-

- అమ్మా- అమ్మా- నన్నెందుకు కన్నావే- అతనిలో నిరాశావాదం మొండి పట్టు పట్టడంతో పిచ్చొడిలా అరుస్తూ ఆమెని కుదిపి వేస్తున్నాడు-

నిస్సహాయురాలైన ఆ తల్లి హృదయం సగిలి ద్రవించి పోతూంటే ఆమె రెండు కన్నుల్లోంచి నీరు ధారగా కారుతూ-

నాన్నా- నా కన్నా- ఈ దుర్నీతి లోకంలో నా కడుపు మంట చల్లార్చు కునేందుకు ఓ మగాడి వేడి ఆకలి తీర్చేనురా- ఆ ఫలితంగా నీవు నా కడుపున పడ్డావురా- అంటూ నేల మీదికి జారేయి-

మంచంలో దగ్గుతూ చావుకోసం ఎదురు చూస్తున్న ముసలవ్వ ఆ మాటలు విని తనలో తాను కుమిలి పోతూ అనుకుంది- -"అమ్మా- నా తల్లి- నన్నూ ఓ దుర్మార్గుడు బలాత్కరించేడమ్మా- ఆ ఫలితమే నీవు నా కడుపున పడ్డావు-

సుబ్రమణ్యాం అలసటగా కుప్పగా కూలిపోయేడు నేల మీద- ఆ తల్లి అలాగే నిశ్చేష్టురాలై వుండిపోయింది- ఆ ఇద్దరి తల్లుల హృదయ ఘోష అతనికెలా అర్ధం అవుతుంది- బహుశ అర్ధం కాదేమో-?

చాలా సేపటి తరువాత సుబ్రమణ్యాం లేచి కళ్ళు కడుక్కుని గుడిసెలోంచి బయటకి వచ్చి పనికోసం బయలు దేరేడు- అప్పుడనుకున్నాడు- నా బ్రతుకు వ్యర్ధమైంది కాదు- దాన్ని సార్ధకం చేసుకుంటాను- ధైర్యంగా నడుస్తున్నాడు-